


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 17-10-2023 సంపుటి : 06 సంచిక : 44 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఐటీ హబ్‌గా విశాఖ



**వైజాగ్ కలల నగరంగా అభివృద్ధి చెందబోతోంది**
**ఏపీలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం**
**పరవాడ సెజ్‌లో ఫార్మా యూనిట్‌ను ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**
**ఐటీ హిల్స్ వద్ద ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం**
**డిసెంబర్ నాటికి విశాఖకు మకాం : సీఎం జగన్ కీలక ప్రకటన**

విశాఖపట్నం ,విశాఖ ఐటీ హబ్‌గా మారబోతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పరవాడ సెజ్‌లో ఫార్మా యూనిట్‌ను సీఎం జగన్ ప్రారంభించారు. అలాగే బీచ్ క్లీనింగ్ సమకూర్చిన యంత్రాలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సోమవారం తన విశాఖ పర్యటన సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖపట్నంలోని రుషికొండలో ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ త్వరలోనే విశాఖ నుంచి పరిపాలన అందించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ఏడాది చివర అంటే డిసెంబరు నెల లోపు ఈ మార్పు ఉంటుందని ప్రకటించారు. అంతేకాకుండా హైదరాబాద్, బెంగళూరు మాదిరిగా వైజాగ్‌లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. వైజాగ్ కూడా ఐటీ హబ్‌గా మారుతుంది. ఇప్పటికే విద్యాసంస్థల కేంద్రంగా మారింది కూడా. ఏటా 15 వేల మంది ఇంజనీర్లు తయారవుతున్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద నగరం. అంతర్జాతీయ విమానాశ్రయం, పొడవైన తీర ప్రాంతం విశాఖ సొంతం. ఇలాంటి సౌకర్యాలన్నీ ఉన్నందునే ప్రముఖ సంస్థలు అనేకం విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. కంపెనీలు ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు. వారికి కావాల్సిన సదుపాయాలన్నీ కల్పిస్తాం. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు కూడా అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో 'త్వరలోనే విశాఖకు షిఫ్ట్ అవుతున్నాను. పరిపాలన విభాగం అంతా విశాఖకు మారుతుంది. విశాఖ నుంచే పాలన కొనసాగిస్తాం. డిసెంబర్‌లోపు విశాఖకు మారుతాను. విశాఖ నుంచే పాలన కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ అధికారులు మాట్లాడుతూ ఏపీలో హైబ్రీడ్ వర్కింగ్ మోడల్‌లో వెయ్యిమందికిపైగా ఉద్యోగావకాశాలు వస్తాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ నిపుణులకు కొదవలేదని వ్యాఖ్యానించారు. ఇన్ఫోసిస్ కార్యాలయం లో సీఎం జగన్ మాట్లాడుతూ హైదరాబాద్, బెంగళూరు మాదిరిగా విశాఖ ఐటీ హబ్‌గా మారబోతోంద న్నారు. రాష్ట్రంలోనే విశాఖ అతిపెద్ద నగరం అని, ఇప్పటికే విశాఖ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారైందన్నారు. ప్రతీ ఏడాది 15వేల మంది ఇంజనీర్లు తయారవు తున్నారని, విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రఖ్యాత సంస్థలు ముందుకొస్తున్నాయని తెలిపారు. ఏపీలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఒక్క ఫోన్ కాల్‌తో ఎలాంటి సదుపాయాలు కావాలన్నా కంపెనీలకు కల్పిస్తామని, వైజాగ్‌లో విస్తారమైన అవకాశాలున్నాయని చెప్పారు. తానూ విశాఖకు షిఫ్ట్ అవుతున్నానని స్వయంగా వెల్లడించారు.


# ప్రారంభమైన ఎన్నికల సామాగ్రి మొదటి దశ పరిశీలన

## జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ జి. సృజన,



కర్నూలు అక్టోబర్ 16:- భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీలను జిల్లాలో ప్రారంభించినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ జి. సృజన,తెలిపారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని ఈ.వి.యమ్ గోడౌన్ లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీలను జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ జి. సృజన పరిశీలించారు.జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ జి. సృజన, మాట్లాడుతూ జిల్లాలో నిపోలింగ్ స్టేషన్లకు సంబంధించి అవసరమైన ఈవిఎంలను నవంబర్ 10 తేదీనటి వరకు రాజకీయ పార్టీల సమక్షంలో పూర్తిస్థాయిలో పరిశీలించనున్నట్లు వెల్లడించారు. ప్రతీ యంత్రంలోనూ ఓట్లు వేసి ఏదైనా సాంకేతిక లోపం ఉన్న వాటిని పక్కన పెట్టి, మిగిలిన వాటిని ఆమోదించే ప్రక్రియ అని వివరించారు. బెంగుళూరు నుంచి వచ్చిన బెల్ ఇంజనీర్ల నిర్వహణలో వెబ్ క్యాస్టింగ్, పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య పక్రియ జరుగుతుందన్నారు. ప్రతీరోజూ ~ అనుమతించబోమని, గుర్తింపు కార్డులు ఉన్న సిబ్బంది మాత్రమే పనిచేస్తారని, సీసీ కెమెరాల్లో నిరంతరం పర్యవేక్షణ ఉంటుదని కలెక్టర్ తెలియజేశారు.

# ఐఆర్‌ఆర్ కేసు.. చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



అమరావతి: అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముం దస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. విచారణను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు ఉన్నతన్యాయస్థానం వెల్లడిం చింది. రాజధాని నగర బృహత్ ప్రణాళిక, ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్ నిర్ణయం వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని అందిన ఫిర్యాదు ఆధారంగా.. ఏపీ సీఐడీ తనపై నమోదు చేసిన కేసులో బెయిల్ మంజూరు చెయాలని చంద్రబాబు పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే.

# పనిచేసే ప్రభుత్వానికి ఓటేయ్యండి : సిఎం కేసీఆర్



జనగామ: ఎన్నికలు రాంగనే ఆగం కావొద్దు.. ఎవరో చెప్పారని ఓటు వేయొద్దు సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. జనగామలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. 'ఎలక్షన్లు చాలా సందర్భాల్లో వస్తాయి. ఎన్నికలు రాంగనే ఆగం కావొద్దు. పరేషన్ కావొద్దు. ఎవరో చెప్పారని ఓటు వేయవద్దు. మా బావమరిది చెప్పిండు. మా మ్యాన మామ చెప్పిండు.. మా అన్నగాడు చెప్పిండని ఓటు వేయొద్దు. ఓటు అనేది మన తలరాతను మారుస్తుంది. మన రాష్ట్ర దశ, దిశను మారుస్తుంది. చాలా ముఖ్యమైన ఆయుధం. ప్రజాస్వామ్యంలో మన చేతిలో ఉండే బలమైన ఆయుధమే ఓటు. దాన్ని ఎటు వినియోగిస్తమో మన ఖర్మ అటే పోతది. ఎవరో చెప్పారని నమ్మితే చాలా ప్రమాదం ఉంటది. కొందరు ఆపద మొక్కులు మొక్కే వారుంటారు. ఐదేళ్లు ఎక్కడ కనిపించరు.. ఎన్నికలు మొపుగాంగనే వస్తరు.. ఇష్టం వచ్చినట్లు మాట్లడుతరు. నోటికి వచ్చినట్లు మాట్లడుతరు. మంచి, చెడు గుర్తించి.. మంచి వైపు వెళితే బ్రహ్మాండమైన ఫలితాలు వచ్చే ఆస్కారం ఉంటుంది' అన్నారు.'సంతోషకరమైన వార్త నేను చెప్పేది ఏంటంటే.. మీకు దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తున్నాయ్. కాళేశ్వరానికి లింకైన మల్లన్న సాగర్ మీ నెత్తిమీద కుండలాగనే 50 టీఎంసీల ప్రాజెక్టు ఉంటది. టప్పాస్‌పల్లి రిజర్వాయర్‌కు దాన్ని లింక్ చేస్తున్నాం. ఏ పరిస్థితుల్లో కరువు వొచ్చినా జనగామకు కరువు అన్నది రాదు. కొన్ని కొన్ని రిపేర్లు, పంట కాలువలు కావాలని కోరారు. కాలువలన్నీ పూర్తి చేయిస్తాం. ఇప్పటికే ప్రాజెక్టులు పూర్తయ్యాయి. ఇంకా రెండు, మూడు లిఫ్టులు పెడితే జనగామలో అందరికీ నీళు వచ్చే అవకాశం ఉంటుంది. అవన్నీ తెచ్చి మీకు అప్పగిస్తా. దేవాదుల తెలంగాణ గులాబీ జెండా ఎగురగానే చంద్రబాబు శంకుస్థాపన చేశారు. మాయమాటలు చెప్పి మోసపోయే ప్రయత్నం చేశారు. కొంత మధ్యలో కాంగ్రెస్ చేసినా అసంపూర్తిగా ఉండే. నదిలో నీళ్లు పోతయి కాని.. దేవాదుల పంపులకు నీళ్లు అందయ్. దాన్ని గుర్తించి అక్కడ సమ్మక్క బ్యారేజీ కట్టుకున్నాం. ఆ బ్యారేజీలో 365 నీళ్లు నిలబడి ఉంటయ్. ఇది వరంగల్ జిల్లాకే అంకితం చేశాం. మే నెలలోనూ నీళ్లు అందుబాటులో ఉంటాయి. మంచి బంగారు, వజ్రపు తునకలాంటి వరంగల్‌ను చూడబోతున్నాం' చెప్పారు.'రాష్ట్రం వచ్చిన తర్వాత ఎలాంటి పరిస్థితులు ఉండేవో మీకు తెలుసు. కరెంటు లేదు. మంచినీళ్లు, సాగునీరు లేదు. యువకులు వలసవెళ్లి బతుకుతుండే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెల్వది. అంచనాలు ఎవరికీ లేవు. చీకట్లోకి బాణం కొట్టినటువంటి పరిస్థితి. చాలా మంది ఆర్థిక నిపుణులు, జీఆర్‌రెడ్డిలాంటి వారిని పిలిపించి మేధోమథనం చేసి దారి పట్టుకున్నాం. భగవంతుడి దయ వల్ల నిజాయితీ ఉంది కాబట్టి విజయవంతం అయ్యాం. తొమ్మిదేళ్ల కింద మన పరిస్థితి ఎట్ల ఉండే. ఆ నాడు మనం ఏడ్చినా ఎవరూ పట్టించుకోలేదు. ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలిపోతే లంచాలు పెట్టే పరిస్థితి. మూడు నాలుగు రోజులకు వచ్చే వరకు పొలాలు ఉండుతుండే. ఇప్పుడు 24 గంటల కరెంటు ఉంటుంది. నాణ్యమైన కరెంటు వస్తుంది.ఎక్కడా ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు కాలుతలేవు. ఎన్ని మోటర్లు ఉన్నయ్.. ఐదు హెచ్‌పీ పెట్టినవా అని అడిగే కొడుకే లేడు. ఎందుకంటే తెలంగాణలో వ్యవసాయ స్థిరీకరణ జరగాలే. గ్రామాలు రైతుల పంటలు పండితే.. తింటే దంగుతయా? అని పెద్దలు అన్నరు. ఇప్పుడు పంటలు ఎంట్ల పండుతున్నయో చూస్తున్నరు. రెండు నెలలు కొనుగోలు చేసినా దంగుతలేవు. హెలికాప్టర్‌లో పోతుంటే గ్రామంలో, రోడ్లపై ఎండబోసిన లక్షల టన్నుల ధాన్యం కండ్లారా కనిపిస్తుంది. దాన్ని చూస్తే మనసు పులకిస్తుంది. తెలంగాణలో అమ్మవారి దయ లక్ష్మీదేవి తాండవం ఆడినట్లు పల్లెలన్నీ కళకళలాడుతున్నయ్. జరంతా మొఖం తెలివికి వచ్చినం. రైతులు ఇప్పుడిప్పుడే అప్పులు మాఫీ చేసుకొని.. వడ్లన్నీ ప్రభుత్వం కొనడంతో మొఖం తెలివి అయినం. ఒకమాదిరి అయినం' అన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో మంచి వైద్య సేవలు అందించండి

## జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

× విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 16:-జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో నిరుపేద రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తదితర జిల్లాధికారులు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు.జగనన్నకు చెబుదాం – స్పందన ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు హాజరైన పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మెడికల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు రాకుండా మానిటరింగ్ మెకానిజం పక్కాగా ఉండాలని కలెక్టర్ సూచించారు. మెడికల్ అధికారులకు, స్పెషల్ అధికారులకు కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లోని మెడికల్ క్యాంపులకు ఐఎంఏ డాక్టర్ల సేవలు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య పరీక్షలకు సంబంధించిన సేవలకు టెక్నీషియన్ల కొరత లేకుండా



ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చెక్ లిస్టు ప్రకారం అందుతున్న సర్వీసులపై పరిశీలించాలని నియోజకవర్గ స్పెషల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి అర్జీదారులు సంతృప్తి చెందేస్థాయిలో నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రజా విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుదాం ఆడిట్ లో ప్రజలు అసంతృప్తి చెందిన కేసులు, రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టికి సారించి పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.

# అమరావతి అసైన్డ్ భూముల కేసు రీఓపెన్.. విచారణ వచ్చేనెల 1కి వాయిదా

అమరావతి: రాజధాని అమరావతి అసైన్డ్ భూముల కేసు వ్యవహారంలో కొత్త ఆధారాలు పరిగణనలోకి తీసుకుని విచారించాలని సీఐడీ దాఖలు చేసిన పటిషన్‌పై నేడు రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది.సీఐడీ అధికారులు ఇచ్చిన కొత్త ఆధారాలను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. కేసు రీఓపెన్‌కు అభ్యంతరాలు ఉంటే ప్రతివాదులు కౌంటర్ వేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా సీఐడీ తరఫు న్యాయవాదులు న్యాయమూర్తికి కొన్ని ఆడియో ఫైల్స్‌ను అందించారు. మంగళవారం (అక్టోబర్ 17న) మరిన్ని ఆధారాలను వీడియో రూపంలో అందిస్తామని సీఐడీ తెలిపింది. అనంతరం విచారణను వచ్చే నవంబర్ 1కి హైకోర్టు వాయిదా వేసింది.అసైన్డ్ భూముల కేసులో ఇప్పటికే విచారణ పూర్తయింది. అయితే ఈ కేసులో మరో నలుగురి పేర్లను కొత్తగా చేర్చామని, రీఓపెన్ చేయాలని ఇటీవల సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యవహారంలో తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని మాజీ మంత్రి నారాయణ గతంలో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పును రిజర్వ్‌లో ఉంచిన విషయం తెలిసిందే.



# సంపాదకీయం

మంగళవారం 17-10-2023

## హస్తానికి ఐదు రాష్ట్రాల పరీక్ష

5 రాష్ట్రాల ఎన్నికలకు ఎన్నికల నగారా మోగింది. ఫలితంగా దేశవ్యాప్తంగా ఎన్నికల హడావుడి తారస్థాయికి చేరింది. 2024 లోక్సభ ఎన్నికలకు సెమీఫైనల్గా నిలువనున్న ఈ అసెంబ్లీ సమరాన్ని పార్టీలన్నీ సీరియస్గా తీసుకున్నాయి. ముఖ్యంగా.. కేంద్రంలో 9ఏళ్లుగా విపక్షంలో కూర్చుండిపోయి, ఉనికిని పూర్తిగా కోల్పోయే స్థితి నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న కాంగ్రెస్కు.. ఇది నిజంగా అగ్ని పరీక్షే!తెలంగాణ, ఛత్తీస్గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరంలో నవంబర్ 7 నుంచి 30 వరకు ఎన్నికలు జరగనున్నాయి. వీటిల్లో ఛత్తీస్గఢ్, రాజస్థాన్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. 2018 మధ్యప్రదేశ్ ఎన్నికల్లో మెజారిటీ ఉండి, ప్రభుత్వాన్ని స్థాపించినప్పటికీ.. తిరుగుబాటు జ్వాలలతో దానిని కాపాడుకోలేక, అధికారాన్ని బీజేపీకి అప్పగించింది.రాజస్థాన్ ఈ రాష్ట్రంలో బీజేపీతో పోరు హోరాహోరీగా ఉండే అవకాశం ఉంది. ఇందుకు ప్రధాన కారణం.. కాంగ్రెస్లోని అంతర్గత యుద్ధం. 2018 రాజస్థాన్ ఎన్నికల్లో గెలవడమే ఆలస్యం.. సీఎం అశోక్ గహ్లోత్, డిప్యూటీ సీఎం సచిన్ పైలట్ల మధ్య తీవ్రమైన విభేదాలు మొదలయ్యాయి. నిన్న మొన్నటి వరకు కూడా.. ఈ వ్యవహారం తరచూ వార్తలకెక్కేది. ఒకానొక దశలో.. మధ్యప్రదేశ్లో జ్యోతిరాదిత్య సింథియా చేసినట్టు (కాంగ్రెస్ను వీడి బీజేపీలో చేరడం), సచిన్ పైలట్ కూడా తిరుగుబాటు ప్రకటిస్తారని వార్తలు వచ్చాయి. ప్రభుత్వం దాదాపుగా కూలిపోయే పరిస్థితి కూడా ఏర్పడింది. కానీ వెంటనే స్పందించిన హైకమాండ్.. సచిన్ పైలట్ను బుజ్జగించింది. అయినప్పటికీ.. పార్టీపై ఆయన ఒకింత అసంతృప్తితోనే ఉన్నట్టు తెలుస్తోంది.అయితే.. ఇక్కడ బీజేపీలో కూడా అంతర్గత విభేదాలు కనిపిస్తుండటం.. కాంగ్రెస్కు కలిసి వచ్చే విషయం! కమలదళంలో సీనియర్ లెవల్ నేతలకు పొడటం లేదని వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా.. ఎన్నికలు వచ్చేసరికి.. ఏమీ జరగనట్టు, పార్టీలో నేతలందరు బయటకు నవ్వుతూ కనిపిస్తున్నారు.మరోవైపు.. గత కొన్ని నెలలుగా రాజస్థాన్లో నేరాలు అత్యంత ఆందోళనకర స్థాయికి చేరాయి. అత్యాచారాలు, హత్యలు, కిడ్నాప్లు.. నిత్యం వార్తల్లో నిలుస్తున్నాయి. చాలాసార్లు.. ఇవి గహ్లోత్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. వీటి ప్రభావం ఎన్నికలపై ఎంత ఉంటుందనేది చూడాలి.ఛత్తీస్గఢ్:- ఇక్కడ.. కాంగ్రెస్కు పైచేయి ఉన్నట్టు కనిపిస్తోంది. రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వస్తుందని అంచనాలు ఉన్నాయి. సీఎం భూపేష్ భగేల్ తీసుకొచ్చిన ప్రభుత్వ పథకాలు క్లిక్ అయినట్టు రాజకీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.మధ్యప్రదేశ్:- ఇక్కడ బీజేపీపై కాస్త అసంతృప్తి ఉన్నట్టు కనిపిస్తోంది. సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ పనితీరుపై అధిష్ఠానం సంతృప్తిగా లేదని, ఈసారి గెలిస్తే.. ఆయన్ని పక్కన పెట్టే అవకాశం ఉందని వార్తలు జోరుగా సాగుతున్నాయి. ఇది కాంగ్రెస్కు ఒకింత కలిసి వచ్చే విషయం. కాంగ్రెస్ కూడా గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తోంది. 2018 తెలంగాణ ఎన్నికలతో పోల్చుకుంటే.. రాష్ట్రంలో ఈసారి కాంగ్రెస్ పుంజుకుందనే చెప్పాలి! రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్పై ఆ పార్టీ గట్టిగానే పోరాటం చేస్తోంది. వాస్తవానికి ఇక్కడ బీజేపీ బలంగా మారు?తుందని అందరు భావించినా.. కమలదళం ఇక్కడ కాస్త వెనకడుగు వేసింది. ఫలితంగా బీఆర్ఎస్తో కాంగ్రెస్ పోరాటం మరింత తీవ్రతరం చేసింది.మిజోరంలోనూ పాగా వేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. అక్కడి ప్రజలను ఆకట్టుకోవాలని తెగ ప్రయత్నాలు చేస్తోంది.ఇటీవలే బయటకు వచ్చిన పలు సర్వేల ప్రకారం.. మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, తెలంగాణలో కాంగ్రెస్కు సానుకూలత అధికంగా ఉంది. రాజస్థాన్లో బీజేపీ గెలిచే అవకాశం ఉంది. మిజోరంలో హంగ్ ఏర్పడొచ్చు!5 రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో.. కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆకట్టుకునే విధంగా హామీలు ఇస్తోంది. నిరుడు కర్ణాటకలో సాధించిన భారీ విజయంతో నూతన ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్.. అదే తరహాలో ఇతర రాష్ట్రాలపైనా ప్రభావం చూపించాలని ప్రణాళికలు రచిస్తోంది.ఇక్కడ కుల గణన గురించి ముఖ్యంగా ప్రస్తావించాలి. బిహార్లో నితీశ్ కుమార్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలన్ని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. అయితే.. దీనికి కేంద్రంలోని బీజేపీ సానుకూలంగా లేదని వార్తలు వినిపిస్తున్నాయి. దీనిని క్యాష్ చేసుకోవాలని భావిస్తున్న కాంగ్రెస్.. కుల గణన అంశాన్ని తీవ్రస్థాయిలో లేవనెత్తుతోంది. అన్ని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కుల గణన చేపడతామని పార్టీ నేతలు హామీలిస్తున్నారు. కుల గణన అనేది పేదలకు ఓ శక్తివంతమైన ఆయుధం అని రాహుల్ గాంధీ కూడా అభిప్రాయపడ్డారు. ఈ 5 రాష్ట్రాల ఎన్నికలనే కాదు.. లోక్సభ ఎన్నికల్లో కూడా ఈ కుల గణన అంశం తమకు సానుకూలంగా మారుతుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. 2024 సార్వత్రిక సమరంలో బీజేపీని ఓడించాలని దేశంలోని దాదాపు అన్ని విపక్ష పార్టీలూ ఏకమైన విషయం తెలిసిందే. ఇక రానున్న అసెంబ్లీ ఎన్నికలు.. ఇండియా బృందానికి ఉంటుంది. లోక్సభ ఎన్నికల్లో సీటు షేరింగ్పై మరింత పట్టు సాధించొచ్చు.ఈ ఐదు రాష్ట్రాలను కలుపుకుంటే.. 83 లోక్సభ సీట్లు ఉన్నాయి. 2018లో రాజస్థాన్, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్ ఎన్నికల్లో విజయం సాధించినా.. 2019 సార్వత్రిక సమరంలో కాంగ్రెస్ పార్టీ డీలా పడింది. ఈసారి అలా జరగకూడదని.. ప్రజలను ఆకర్షించే పనిలో పడింది.మరి ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ బలమైన ప్రదర్శన చేస్తుందా? లోక్సభ సమరంలో బీజేపీకి గట్టిపోటీనిస్తుందా? ఇండియా బృందం మధ్య బంధం మరింత బలపడుతుందా? అన్న ప్రశ్నలకు సమాధానం కావాలంటే.. ఎన్నికల ఫలితాలు వెలువడే డిసెంబర్ 3 వరకు వేచి చూడాల్సిందే

# ఎమ్మిగనూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి. – సిపిఎం.



ఎమ్మిగనూరు అక్టోబర్ 16 విభారె న్యూస్.మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఎం నాయకులు సి గోవిందు బి రాముడు రైతు సంఘం నాయకులు అబ్దుల్లా సుభాన్ డిమాండ్ చేశారు. సోమవారం కోరుతూ సిపిఎం, రైతు సంఘాలు స్పందన కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండల తాసిల్దార్ ఆంజనేయులు కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం, రైతు సంఘాల నాయకులు పి. గోవిందు, బి. రాముడు, అబ్దుల్లా, సుభాన్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాభావం వల్ల ఎమ్మిగనూరు మండలంలో రైతులు తీవ్రంగా నష్టం పోయారని పేర్కొన్నారు. ఎమ్మిగనూరు మండలంలో ప్రధానంగా ఎల్ఎల్సీ ఆయకట్టు రైతులు సక్రమంగా నీరు అందక పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు పత్తి, మిరప, కంది, ఆముదము మొదలైన పంటలు పూర్తిగా ఎండిపోయాయి. రైతులు పంట సాగుబడి కోసం అప్పులు చేసి ఖర్చు చేశారు. కానీ ప్రస్తుత పరిస్థితుల వల్ల పంటలు పెట్టుబడి రాక రైతుల అప్పుల పాలైనారు. ప్రభుత్వం వెంటనే కరువు సహాయక చర్యలు, పంట నష్టపరిహారం ప్రతి రైతుకు ఒక ఎకరాకు రు.40,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జనవరి చివరి దాకా ఎల్ఎల్సీ నీటిని పంటల సాగుకు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు తీసుకున్న పంట రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కౌలుదారులకు కవులు రద్దుచేసి వారికి కూడా నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరారు. వ్యవసాయానికి 9 గంటల కరెంటు నిరంతరాయంగా అందించాలి. వ్యవసాయంపై కూలీపనిల కోసం ఆధారపడిన వ్యవసాయ కార్మికులకు జీవన భృతిక 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజు, భాష, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన గౌతమ్ రెడ్డి ...





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- అక్టోబర్ 16 డోన్ పట్టణంలో ఆర్ టి ఓ ఆఫిస్ వెనుక గ్రౌండ్ లో దసరా పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున హాజరయ్యారు .కార్యక్రమంలో పట్టణ కమిటీ నాయకులు పాలరాజు,రంగయ్య, ఖాజా, వేంకటేశ్వర్లు, హ్యూమయున్, నాయుడు , బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధను, తెలుగుయువత కమిటీ నాయకులు ఎర్రిస్వామి గౌడ్, షాషా, మెకానిక్ భాష తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మురళీమోహన్ రెడ్డి



కోసిగి, అక్టోబర్ 16 (విభారె న్యూస్) కోసిగి మండల పరిధిలోని చిన్నబొంపల్లి గ్రామ వైయస్సార్సీపీ కార్యకర్త కందుకూరు రాగప్ప నూతన గృహ ప్రవేశ కార్యక్రమంకు ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యఅతిథిగా కోసిగి మండల ఇంచార్జీ పి మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నారు.ముందుగా కొత్త ఇంటిని రిబ్బన్ కట్ చేసిన ప్రారంభించిన అనంతరం, హోమగుండం చుట్టూ ప్రదిక్షణలు చేసి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జంపాపురం బసిరెడ్డి,కౌతాళం ఉసేని,జోలయ్య, లక్ష్మిరెడ్డి,దొమ్మయ్య,వీరారెడ్డి, హోరిబాబు,శివరాజ్,జంగం అంజి తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత ర్యాలీకి పెద్ద ఎత్తున కదలిరండి... సుబ్బారెడ్డి పిలుపు



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- అక్టోబర్ 16 నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ మంగళ వారం ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు మధ్యాహ్నం 3:00గంటలకు కర్నూలులో ఎస్టీ, బీసీ కాలేజీ నుండి శాంతి యుత ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించడమైనది. కావున డోన్ నియోజకవర్గ డోన్, ప్యాపిలి, బేతంచేర్లపట్టణమండలం టిడిపి నాయకుల, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలో పాల్గొన్న వలసినదిగా డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మన్నే సుబ్బారెడ్డి సోమవారం పిలుపునిచ్చారు.

## పేదలకోసం "జగనన్న ఆరోగ్య సురక్ష "



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 16:- నంద్యాల పట్టణంలో సోమవారం హరిజనవాడ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించబడిన 11వా వార్డు సచివాలయ పరిధిలో నివసించుచున్నటువంటి ప్రజలందరికీ ఉచితముగా పలు రకాల పరీక్షలు చేసి ఉచితముగా తగిన మందులను ఇవ్వటం జరిగినదని మున్సిపల్ అధికారులు తెలిపారు .ఈ కార్యక్రమం నందు ఆర్థోపెడిక్ (ఎముకలు), పీడియాట్రిక్ (చిన్న పిల్లలు), న్యూరాలజిస్ట్ (నరముల సంబంధం), ఆప్థామాలిక్ (కంటి సమస్యలు), గైనకాలజిస్ట్ (స్త్రీ సంబంధ వ్యాధులు)జనరల్ పిజిషియన్స్కిన్, బిపి, షుగర్ గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్స్ మొ " పరీక్షలు నిర్వహించడం జరిగినదని అన్నారు .ఈ కార్యక్రమం నందు కంటి చూపు సంబంధిత సమస్యలు ఉన్నటువంటి వృద్ధులకు 11వా వార్డు చాంద్బడా మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఎస్ ఎమ్ డి తమిమ్ గారి చేత వారికి కంటి అద్దాలు ఇప్పించడం జరిగింది . ఈ కార్యక్రమం నందు మునిసిపల్ కమిషనర్ రవిచంద్రరెడ్డి , మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి , మెప్మా భాస్కర్ రెడ్డి , సచివాలయ అడ్మిన్ మక్బుల్ హుస్సేన్ సచివాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.


## పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించండి

### అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 16:-. స్థానిక పట్టణంలో సోమవారం నాడు నంద్యాల మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి తో కలసి 07-30-37-13-14-20-వార్డుల పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనుల పై ఎక్కడ ఆలసత్వం ప్రదర్శించ వద్దని సిబ్బంది కి సూచించారు. అనంతరం శానిటేషన్ మస్టర్ పాయింట్స్ ను తనిఖీ చేశారు . ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది . సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ పట్టణంలో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు



మార్చి ఫాస్ట్ చేస్తున్న విద్యార్థులు

ఆళ్ళగడ్డ ప్రతినిధి అక్టోబర్ 16 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో 10వ సీనియర్ ఇంటర్ డిస్టిక్ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాఫ్ట్ బాల్ ఇండియన్ జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్రీడల వల్ల ఒత్తిడిని అధిగమించి అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రతి తల్లిదండ్రులు విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే పోటీలలో 13 జిల్లాల 550 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు జమ్మూ కాశ్మీర్ లో నవంబర్ 04 తేదీ జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సాఫ్ట్ బాల్ అధ్యక్షులు శశిభూషణ్, స్టేట్ సెక్రటరీ నాగేంద్ర, టోర్నమెంట్ అబ్జర్వర్ డిఎస్డివో రాజు, 13 జిల్లాల ప్రెసిడెంట్లు ,సెక్రటరీలు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ మాట - దామోదరం సంజీవయ్య బాట.



కోడుమూరు అక్టోబర్ 16 విభారె న్యూస్.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన నూతన రాష్ట్ర పార్టీ కమిటీలో కోడుమూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దామోదరం రాధాకృష్ణమూర్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,సి. డబ్ల్యూ. సి.మెంబర్ రఘువీరారెడ్డి కి, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి కి,రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ అధిష్టానం మాటనుశిరసావహిస్తూ నడిచే బాటను సంజీవయ్య నిర్మించారని, ఆ బాటలోనే నడుస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని రాధాకృష్ణ అన్నారు.

## బెలగల్ తహసిల్దార్ కార్యాలయం కు ప్రధానమంత్రి చిటపటంను అందజేసిన ఏ శేషపని.

కోడుమూరు అక్టోబర్ 16 విభారె న్యూస్. కోడుమూరు అసెంబ్లీ సి.బేలగల్ మండల తాసిల్దార్ కార్యాలయం నందు ఏ శేషపని మన భారత ప్రధనమంత్రి శ్రీనరేంద్రమోడీ చిత్రపటం వారికి ఇచ్చి కార్యాలయంలో నందు ఉంచవలసిందిగా కోరడమైనది మన భారత ప్రధాని దేశానికి చేస్తున్నటువంటి సేవలను అలాగే రాష్ట్రానికి గ్రామీణ వ్యవస్థకి చేస్తున్నటువంటి కృసీ గుర్తించుకొని వారిని వారు చేసిన సేవలను కొడియారడుతూ తాసిల్దార్ ఆఫీస్ నందు నరేంద్రమోడీ చిత్రపటాన్ని ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉసేన్ ఓ బి సి మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి ఉల్చాలలక్ష్మణ్ నాయుడు ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేల్పులగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన కాళికామాత అమ్మవారు



అమ్మవారికి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతి నిధి అక్టోబర్ 16 విభారె న్యూస్ : పట్టణంలోని విశ్వరూప పారిశ్రామిక నగర్ లో కొలువుదిరిన కాళికామాత ఆలయంలో దసరా నవరాత్రులు విశ్వబ్రాహ్మణ దసరా శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు దురుగడ్డ రవీంద్రాచారి ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రెండవ రోజు సోమవారం కాళికామాత అమ్మవారు లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## స్వాతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ గంగుల......



ఆళ్ళగడ్డ ప్రతినిధి అక్టోబర్ 16 విభారె న్యూస్:- ప్రముఖ వైష్ణవక్షత్రమైన అహోబిలం లో జరిగిన స్వాతి నక్షత్ర వేడుకల్లో నంద్యాల మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయం వద్దకు రాగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం దిగువ అహోబిలంలో కొలువైన శ్రీ ప్రహ్లాద వరదస్వామి, అమృతవల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న స్వాతి హోమంలో ఆయన పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిషేధ చట్టం పై మహిళలు అవగాహన పెంపొందించుకోవాలి

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 16 విభారె న్యూస్:- బాల్యవివాహాలు నిషేధ చట్టంపై మహిళలు అవగాహన పెంపొందించుకోవాలని మెప్మా సిఓ వెంకట సుబ్బయ్య అన్నారు. పట్టణంలోని చాంద్ విధి యందు హర్షిని మహిళల సమాఖ్య సమావేశము సి.ఓ వెంకట సుబ్బయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సంఘ సభ్యులు అందరూ బాల్య వివాహ చట్టంపై అవగాహన పెంపొందించుకొని, బాల్య వివాహాలను నిరోధించాలన్నారు. బాల్య వివాహాల వల్ల నష్టాల గురించి సభ్యులకు అవగాహన కల్పించి సభ్యులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. తదనంతరం సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఓ చంద్ర విద్యాసాగర్ , ఆర్.పి లక్ష్మి హర్షిని, సమాఖ్య ఓబీలు మరియు పొదుపు మహిళలు పాల్గొన్నారు.



# వైభవంగా స్వాతి వేడుకలు

### భక్తులతో కిటకిటలాడిన అహోబిల క్షేత్రం

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 16 విభారె న్యూస్ :- నల్లమల అరణ్యం లో వెలిసిన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కాలినడకన నల్లమల అరణ్యం లో వెలిసిన నవ నారసింహులను దర్శించుకున్నారు. అహోబిలం లో స్వయంభువుగా వెలిసిన శ్రీ నరసింహ స్వామి,చెంచులక్ష్మి అమ్మవార్లను,ఉత్సవ మూర్తులైన శ్రీ జ్వాలా నరసింహస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను, దిగువ అహోబిలం లో వెలసిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవార్లను, ఉత్సవ మూర్తులైన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు అర్చకులు వేకువజామునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిగువ అహోబిలం ఆలయ ఆవరణంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించిన



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

అనంతరం కొలువు ఉంచి స్వామి అమ్మవార్ల ఎదుట సుదర్శన హోమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వాతి సుదర్శన హోమం నిర్వహించారు. పూర్ణాహుతి ముగియగానే హోమం నుండి వెలువడిన కాటుకను, సుదర్శన కంకణాలను భక్తులకు అందజేశారు. స్వాతి సందర్భంగా కాలినడకన నవ నరసింహులైన శ్రీ జ్వాల, అహోబిల, మాలోల, క్రోడా, కారంజ, భార్గవ యోగానంద, చత్ర వట, పావనా నరసింహ స్వాములను దర్శించుకున్న భక్తులకు అన్నదాన వితరణ గావించారు. మఠం ప్రతినిధి సంపత్, ఓ ఎస్ డి శివప్రసాద్ ల ఆధ్వర్యంలో స్వాతి వేడుకలు ఘనంగా జరిగాయి.

# కాంగ్రెస్ అధిష్టానం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కే సత్యనారాయణ గుప్త బహిష్కరణ

### రాష్ట్ర అధికార ప్రతినిధి అనంత కరుణాకర్ బాబు.

కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 విభారె న్యూస్.రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ని, జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు కే బాబురావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన డిసిసి కార్యదర్శి సత్యనారాయణ గుప్త ని అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ నుండి బహిష్కరిస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి కే కరుణాకర్ బాబు సోమవారం రోజు పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు.కరుణాకర్ బాబు మాట్లాడుతూ డిసిసి పదవిని నిర్ణయించేది డిసిసి, పిసిసిలు కాదని అధిష్టానం నిర్ణయిస్తుందని ఒకరు కావాలని తీసుకునేది కాదని నేను కూడా డిసిసి పదవికి ట్రై చేశానని అధిష్టానం వాళ్లు ఎవరికీ సీనియారిటీ, కష్టపడే తత్వం, పార్టీ శ్రేయసుకు కృషి చేస్తారో వారిని గుర్తించి పదవులు ఇస్తారని ఒక కర్నూలు డిసిసినే కాదు ఆంధ్రప్రదేశ్ లోని డీసీసీలను, ఉపాధ్యక్షులను మార్పులు చేర్పులు చేశారని ఇంతవరకు నంద్యాల, కర్నూలు ప్రాంతాల నుండి డిసిసి లు అయినారని కానీ ఆదోని డివిజన్ నుంచి ఎవరు డిసిసి కాలేదని ఇప్పుడు ఆ లోటు తీరిపోయిందని ఇప్పుడు కె బాబు రావు ఆదోని డివిజన్ నుంచి డీసీసి అయినారని మాకు సంతోషంగా ఉందని, డిసిసి కార్యదర్శి కె సత్యనారాయణ గుప్త పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ని నిందించడం అలాగే కే బాబురావు ఒక గుండా ఒక రౌడీ అని చెప్పడము. మాకు బాధా కలిగించిందని మిమ్మల్ని మీ మాటలను ఖండిస్తున్నామని కే సత్యనారాయణ గుప్త ప్రవర్తన మంచిగా లేదని జిల్లా కలెక్టర్ తన ప్రవర్తన బాలేదని నాకు ఒకసారి ఫోన్ చేసి చెప్పారని నేను అప్పుడు నాకు చెప్పకండి మా డిసిసి సుధాకర్ బాబు కి చెప్పండి అని చెప్పానని అతను నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటదని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని చెబుతున్నానని సుధాకర్ బాబు కి మేము ఎంత సపోర్ట్ గా ఉన్నామో అలాగే కే బాబురావు కి కూడా అలాగే సపోర్టుగా ఉంటామని చెప్తున్నామని డిసిసి ప్రధాన కార్యదర్శి కె సత్యనారాయణ గుప్త ని ఈ క్షణం నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామని అతనికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని గతంలో జిల్లాలో ఒక ముఖ్య నాయకుడు అధిష్టానాన్ని విమర్శించినందుకు అప్పటి పిసిసి అధ్యక్షులు రఘువీరా రెడ్డి వెంటనే చర్యలు తీసుకున్నారని, ఇకపై కాంగ్రెస్ పార్టీ గురించి గానీ కాంగ్రెస్ నాయకుల గురించి గానీ కార్యకర్తల గురించి గానీ ఏమైనా మాట్లాడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కరుణాకర్ తెలియజేశారు. అనంతరం కోడుమూరు ఇంచార్జ్ దామోదరం రాధాకృష్ణ మాట్లాడుతూ మన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ మైనారిటీ బిసి వర్గాలను కలుపుకొని సమన్వయ పాలన చేస్తుందని అందర్నీ ఆదరిస్తుందని కొందరు వ్యక్తులు కాంగ్రెస్ కల్చర్



తెలియని వాళ్ళు మన పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు గారిని అనరాని మాటలు మాట్లాడడం కే బాబురావు ని రౌడీ గుండా అని నోటికి వచ్చిన మాటలు మాట్లాడడం కాంగ్రెస్ విధి విధానాలు తెలియని వాళ్లు ఈ విధంగా మాట్లాడు తున్నారని మన కర్నూల్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని మారుమూల ప్రాంతం నుంచి డీసీసీని ఎన్నుకున్నారని కే బాబు రావు అధ్యక్షతన కర్నూల్ జిల్లా ప్రజల శ్రేయస్సు కొరకు పని చేస్తారని నేను బల్లగుద్ది చెప్తున్నానని మన కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు సపోర్ట్ గా ఉండే పార్టీ అని రాధాకృష్ణ తెలియజేశారు. కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో కర్నూలుకు చాలా ప్రాముఖ్యత ఉందనీ ఇక్కడ గొప్ప గొప్ప నాయకులు పుట్టారనీ భారత్ జోడోయాత్రలో భాగంగా రాహుల్ గాంధీ మన కర్నూల్ పొటెన్షియల్ బాగా ఉందని చెప్పారనీ ఒక టీచర్ ఫ్యామిలీ వాళ్ళ ఫ్యామిలీలో ఎడ్యుకేషన్ గురించి మాట్లాడుతారని అదేవిధంగా రాహుల్ గాంధీ గారు వారి కుటుంబంలో ప్రజల క్షేమం గురించి ఎప్పుడు మాట్లాడుతుంటారనీ మాజీ డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు చాలా కార్యక్రమాలు చేశారనీ ఆయన వల్ల చాలామంది కాంగ్రెస్ పార్టీలో కొత్త నాయకులు చేరారనీ అధిష్టానం కే బాబురావు ని డిసిసి పదవిలో నియమించినందున మేము అధిష్టానం చెప్పిన ప్రకారం నడుచుకుంటామనీ సుధాకర్ బాబు అన్నను గౌరవిస్తామని అలాగే కే బాబురావు అన్న కి సపోర్ట్ గా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని ప్రతి ఒక్కరూ అధిష్టానానికి కట్టుబడి పని చేయాలని, అధిష్టానాన్ని ధిక్కరించడం వల్ల వారే నష్టపోతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి అనంత కరుణాకర్ బాబు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ కోడుమూరు ఇన్చార్జ్ దామోదరం రాధాకృష్ణ ఆదోని కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు బీ నీలకంతప్ప ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న పిసిసి కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నూర్ అహ్మద్ మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ డిసిసి కార్యదర్శిలు లాజరస్ ఏజాస్ మంత్రాలయం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ కాంగ్రెస్ నాయకులు మారుతీ రావు బి అబ్రహం వశిభాష బి సుబ్రహ్మణ్యం మొదలగు వారు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షకు రాష్ట్రంలో విశేష స్పందన

### చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం అక్టోబర్16 ):రాష్ట్రవ్యాప్తంగా జరుగు తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కు విశేష స్పందన లభిస్తుందని ప్రభుత్వచీఫ్విప్ ముదునూరి ప్రసాదరాజు చెప్పారు. నరసాపురం పట్టణం మున్సిపల్ పరిధిలో 9,13,14,15, వార్డులకు సంబంధించిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ ను వలవలవారి వీధి సచివాలయం వద్ద సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర అధ్యక్షతన జరిగింది.ఈకార్యక్రమమునకురాష్ట్ర ప్రభుత్వచీఫ్విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల కొరకు ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం కు విశేష స్పందన వస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.ఈరోజు ఇక్కడ జరిగే మెడికల్ క్యాంపు కు సుమారు 1500 మంది వైద్య పరీక్షలుకు వచ్చారన్నారు. వైద్య పరీక్షలు చేయుట కొరకు స్పెషలిస్టులైనపిల్లలు డాక్టర్ ,జనరల్ మెడిసిన్, ఊపిరితిత్తులు, కంటి వైద్యులు, చెవి ముక్కు గొంతు,నిపుణులు రావడం జరిగిం దన్నారు. వచ్చిన వారందరికీ ఈరోజు సాయంత్రం వరకు వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధించిన మందులు ఉచితంగా ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇక్కడ నయం కానీ రోగములకు ఆరోగ్యశ్రీలో వైద్య సదుపాయం కొరకు రీఫర్ చేస్తారని ఆయన చెప్పారు. పేదరికం వైద్యమునకు ఆటంకం కాకూడదు అన్నారు.రాష్ట్ర ప్రజలు ఆరోగ్య సంతోషంగా ఉండాలి అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్ర లో కొన్ని లక్షల నిరుపేదల కుటుంబాలను వైద్య పరంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు.దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ కార్యక్రమం పెట్టి 300 రోగాలకు ఉచితంగా వైద్యం సేవలను అందించగాజగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఆరోగ్యశ్రీ మరింత



మెరుగుపరిచి 3,200 రోగాలను ఆరోగ్యశ్రీలో చేర్చిఒక్క పైసా ఖర్చు కాకుండా వైద్య సేవలు అందిస్తున్నారు అన్నారు. నరసాపురం పట్టణంలో ఎన్టీఆర్ కాలనీలో రూ:2, కోట్లు పైబడి అధునాతనమైన సబ్ సెంటర్ నిర్మించుకోవడం జరిగిందన్నారు. పెద్ద ఆసుపత్రి 50 పడకల నుండి 100 పడకలకు అభివృద్ధి చేసే మన్నారు. రాష్ట్రం ప్రభుత్వం పేదల వైద్యం కొరకు కల్పిస్తున్న సదుపా యం ప్రజలు సద్విని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరా రు. అధ్యక్షులు అంద్రాజు చల్లా రావు, శిరిగినీడి వెంకన్న నిడుమోలు ఉమా ఖాన్ భాష బల్ల తాతాజీ తోట తాతాజీ మల్లాడి బుజ్జి, డాక్టర్లు,వైద్య సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, వాలంటరీలు, పాల్గొన్నారు.

## పెన్షన్తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి...

విభారె న్యూస్ డోన్ మా ప్రతినిధి :- అక్టోబర్ 16 డోన్ సిపిఐ పార్టీ ఆఫీస్ నందు డోన్ నియోజకవర్గం ఆటో వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం డోన్ నియోజకవర్గం ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు పుల్లయ్య, అబ్బాస్ ల ఆధ్వర్యంలో డోన్ నియోజకవర్గం ఆటో యూనియన్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య, నంద్యాల జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు అన్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఆటో డ్రైవర్ల పై ఇచ్చిన ' నేను ఉన్నాను నేను విన్నాను' అని ఆటో డ్రైవర్ల అందరికీ పెన్షన్తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఇచ్చిన హామీని మరచిపోవడమేగాక చాలా ప్రమాదకరంగా మారిన కొత్తగా ఈ చలానా జీవో 21 మరియు 31 జీవోలను తెచ్చి ఆటో డ్రైవర్ల పై అధికంగా చలానాలు వేస్తూ ఆటో డ్రైవర్ల బతుకులు దెబ్బ తినడం జరుగుతుందని కనుక రాష్ట్ర ప్రభుత్వము వెంటనే జీవో నెంబర్ 21, 31 లను రద్దు చేయాలని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అనగా ఆటో డ్రైవర్లకు పెన్షన్తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో భూషనం, కాసిం, నారాయణ, మైఖేల్, శీను, సురేష్ గౌడ్, సుభాష్ నాయుడు, బాబు, రాజు, శ్రీ రా వ ు ు ల ు , మధ ు తదితర ( డ ్ర ై వ ర ్ల పాల్గొన్నారు.



## జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలంటూ కర్నూలుకు బయలుదేరిన సిపిఐ నాయకులు





పెద్దకడబూరు అక్టోబరు 16 (విభారె న్యూస్) పెద్దకడబూరు మండల నుండికర్నూలు కు బయలు దేరిన సిపిఐ నాయకులు జిల్లాను కరువు ప్రకటించాలంటూ సోమవారం సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలులో జరుగు ధర్నాకు సిపిఐ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు వేసిన పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇంత జరిగినా కూడా ఒక్క అధికారి గానీ, ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. రామచంద్రయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐవైయఫ్ జాఫర్ రెక్కలగిడ్డయ్య తిక్కన్న వీరేష్ గోపాల్ మల్లశే తదితరులు పాల్గొన్నారు

## లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



విభారే న్యూస్ మా డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 16 వెల్దుర్తి మండలం ఎల్ నగరం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కె.రామన్న కుటుంబానికి లారీ యజమాని,డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు అండగా నిలిచారు.ఇటీవల కాలంలో డ్యూటీ విధులలో భాగంగా వెళ్లి కర్ణాటక రాష్ట్రం చింతామణిలో గుండెపోటుకు గురై మృతి చెందిన రామన్న కుటుంబానికి లారీ యజమాని,డ్రైవర్ల నుండి సమకూరిన 50,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం స్థానిక మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో యజమాని మాబు,మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శివరాం చేతుల మీదుగా రామన్న భార్య రాధమ్మకు అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శివరాం మాట్లాడుతూ లారీ కార్మికులకు వారి కుటుంబాలకు అన్ని విధాలా యూనియన్ అండగా ఉంటుందని తెలియజేశారు.

## ఎస్పీ కార్యాలయానికి రాలేని ప్రజలు మీ పరిధి పోలీస్ స్టేషన్ల యందు కూడా ఫిర్యాదు చేయవచ్చు

### నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 16:- నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి పోలీసు స్పందన కార్యాక్రమం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించి ప్రజల నుండి 106 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలకు సానుకూలంగా స్పందించి, ప్రతి ఒక్కరి కేసు విషయాలను క్షునంగా అడిగి తెలుసుకొని నంద్యాల సబ్ డివిజన్ కు సంబందించినవి ఆయా ఇన్స్పెక్టర్లతో ముఖాముఖిగా మాట్లాడి త్వరగా చట్ట పరిదిలో పరిస్కారం చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు మరియు సివిల్ తగాదాలు, ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశారని తెలిపారు. , సుదూర ప్రాంతాల నుండి ప్రయాసపడి ఎస్పీ కార్యాలయానికి రాలేని వృద్ధులు, మహిళలు వారి పరిధి పోలీస్ స్టేషన్ల నందు పిర్యాదు చేయవచ్చని లేదా 9154987020 కు వాట్స్ యాప్ ద్వారా ఫిర్యాదు చెయ్యవచ్చునని వాటిని పరిష్కరించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరైన మన జెసిఎస్ మండల కన్వీనర్ మనోహర్ రెడ్డి




గోనెగండ్ల అక్టోబర్ 16 విభారె న్యూస్ ప్రతినిధి :- ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" "ఎర్ర కోట జగన్మోహన్ రెడ్డి" ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం గోనెగండ్ల సచివాలయం 113 90580 గ్రామం పరిధిలోని "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమానికి హాజరైన మన ఏఇఃబ మండల కన్వీనర్ మనోహర్ రెడ్డి , ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు డబ్బున్న వాళ్లకి పెత్తందారులకు మాత్రమే ఫ్యామిలీ డాక్టర్ ఉండేవాళ్లు కానీ మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వచ్చాక ప్రతి పేదోడికి కుటుంబ డాక్టర్ ఉండాలని ఆలోచనతో ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎమ్మెల్యేలు అధికారులు డాక్టర్లు ప్రతి గ్రామానికి ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని తీర్చుకుంటూ వాళ్ళ ఆరోగ్య క్షేమాలను తెలుసుకొని పరిష్కారం దిశగా నడుస్తున్న రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే అని ఆయన అన్నారు. ప్రతి పథకం ప్రజల సంక్షేమం కొరకే చేస్తున్నారని అన్నారు.బి ఈ కార్యక్రమంలో ఓశ్రీనీ యసీన్ భాష, సచివాలయ కన్వీనర్లు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,గృహ సారథులు, ,గ్రామ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైస్సార్సీపీ నుండి టీడీపీ లోకి చేరిక...

### వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలన నచ్చకనే టిడిపి లో చేరిక... సుబ్బారెడ్డి



విభారే న్యూస్ డోన్ ప్రతినిది:- అక్టోబర్ 16 ప్యాపిలి మండలం, నేరడుచర్ల గ్రామం నుండి 25 కుటుంబాలు వైఎస్ఆర్సిపి నుండి టీడీపీ లోకి లాల్ రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాసులు ఆధ్వర్యంలో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి సమక్షంలో సోమవారం చేరారు.ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ... నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ, వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలన నచ్చక తెలుగుదేశంపార్టీ చేస్తున్న కార్యక్రమాలు, రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశంపార్టీతోనే సాధ్యం అనే ఉద్దేశ్యంతో తెలుగుదేశంపార్టీ లోకి చేరామని, వైసిపి పార్టీ లో కష్టపడిన ఎటువంటి గుర్తింపు లేదని కాబట్టే వైసిపి పార్టీ నీ వీడి టిడిపి కండువా కప్పుకోవడం జరిగిందని వచ్చే ఎన్నికల్లో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గెలుపించుకోని రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసుకుంటామని అన్నారు.వైస్సార్సీపీ నుండి టీడీపీ లోకి చేరిన కుటుంబాలు:మేకల కంబయ్య, మేకల రంగస్వామి, గంగిశెట్టి చిన్న పుల్లయ్య, గంగిశెట్టి పెద్ద పుల్లయ్య, మధుసూదన్ ఆచారి, చలపతి గౌడ్, వెంకటరాముడు, వడ్డె శ్రీనివాసులు, తలారి కంబగిరి స్వామి, దుబ్బరాముడు, వేంకటేశ్వర్లు, రమణ, అంజి, ధనుంజయ,శ్రీనివాసులు, మనోహర్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరాముడు రెడ్డి, వెంకటరాముడు, రంగయ్య తదితర కుటుంబాలు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర , సీనియర్ టిడిపి నాయకులు లక్ష్మినారాయణ యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి మెట్టుపల్లె సుదర్శన్ తదితరులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# 34వ రోజు మేము సైతం నిరాహారదీక్షలు...

### దీక్షకు సంఘీభావం తెలిపిన మన్నే సుబ్బారెడ్డి





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- అక్టోబర్ 16 నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కి నిరసనగా బాబు తో "మేము సైతం" అంటూ డోన్ లో 34వ రోజు ప్యాపిలి మండలం, మాధవరం , గార్లదిన్నె గ్రామ టిడిపి నాయకులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర హాజరై దీక్షలో కూర్చున్నా వారికి సంఘీభావం తెలిపారు.దీక్షలో కూర్చున్నా వారు:మాధవరం గ్రామ టిడిపి నాయకులు :పుల్లారెడ్డి, మండలం తెలుగుయువత ప్రధాన కార్యదర్శి ప్రసాద్, శ్రీనివాసులు, రాజశేఖర్, మదుకుమార్, వేణు గోపాల్, లోక్ నాథ్, మనోజ్ కుమార్, రాంపుల్లయ్య, చంద్ర, శంకరయ్య, మనోహరయ్య, రాజు, మద్దిలేటి స్వామి, వెంకటరాముడు, రమణ, విరేష్, శివరామిరెడ్డి, నాయుడు, రఘునాథ రెడ్డి, రాముడు గార్లదిన్నె గ్రామం:కుమ్మరి చంద్రుడు, రఘురాముడు, సుధాకర్, శీను, ఈరన్న, నాగార్జున, రాముడు, రాజు, బండిరాముడు.సంఘీభావం తెలిపిన వారు:డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, గోవిందరెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు.

## వైయస్ నగర్ లో 1కోటి 25 లక్షలతో వైయస్ ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ ను ప్రారంభించిన..---.ఎమ్మెల్యే, ఎంపీ , ఎమ్మెల్సీ



-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 16 :- సోమవారం నంద్యాల పట్టణంలోని వైయస్సార్ నగర్ లో 1 కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన నాలుగవ అర్బన్ హెల్త్ సెంటర్ ను ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా. కమిషనర్ రవి చంద్రా రెడ్డి , వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి. , కౌన్సిలర్ తూర్పునాటి సావిత్రమ్మ ,వార్డు ఇన్చార్జి టీవీ రమణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో , రాష్ట్ర ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, నంద్యాల వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, కో ఆప్షన్ సభ్యుడు సలాముల్లా, వైఎస్ఆర్సిపి నాయకులు , రహంతుల్లా, పార్థుడు, సండే సుధాకర్, వైయస్సార్ నగర్ వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, చైర్పర్సన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మెరుగైన వైద్య సేవలను అందించేందుకు మెడికల్ కళాశాల, జిల్లా ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ అభివృద్ధి, అర్బన్ హెల్త్ సెంటర్లు, ఫ్యామిలీ డాక్టర్స్ కాన్సెప్ట్, ఇంటింటికి వెళ్లి పేదలకు వైద్య సేవలను అందించే ప్రతిష్టాత్మకమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పట్టణాల్లో, గ్రామాలలో ప్రత్యేక క్యాంపుల ద్వారా స్పెషలిస్టు వైద్యులను అందుబాటులోకి ఉంచి పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే నంద్యాల పట్టణంలోని వైయస్సార్ నగర్ లో అర్బన్ హెల్త్ సెంటర్ ను ప్రారంభించడం ద్వారా వైయస్సార్ నగర్ , నందమూరి నగర్ , బుడగ జంగాల కాలనీ టిడ్కో గృహ సముదాయాల్లో నివసిస్తున్న ప్రజలకు అందుబాటులో వుంటుందన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

### రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 16:- నంద్యాల పట్టణంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎన్ జీ ఓ కాలనీ. హరిజన వాడ యందు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి. మెప్మ సీఎమ్ ఎమ్ భాస్కరరెడ్డి. సచివాలయ హెల్త్ అధికారులు. సిబ్బంది. వైయస్ ఆర్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ రవి చంద్రా రెడ్డి మాట్లాడుతూ పేదలకు వరంలాంటిది జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం అని అన్నారు . జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు 9 రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైతే ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. పరిక్షల అనంతరం మెడిసిన్ కంటి అద్దాలు పంపిణీ చేశారు. మున్సిపల్ అధికారులుసిబ్బంది గ్రుహ సారదులు. వాలింటర్స్. పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ నగర్ లో 40 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజీల ను ప్రారంభించిన.. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 16 :-నంద్యాల వైఎస్ఆర్ నగర్ 38 వార్డు లో చేపడుతున్న అభివృద్ధిలో భాగంగా 40 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు డ్రైనేజీ లను సోమవారం ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ,మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. నంద్యాల పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రత్యేకంగా వైఎస్ఆర్ నగర్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అదనపు నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ఇప్పటికే అనేక మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. 40 లక్షల వ్యయంతో సిసి రోడ్డు డ్రైనేజ్ నిర్మాణం పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తూర్పునాటి సావిత్రమ్మ, వార్డు ఇంచార్జి టీవీ రమణ, నంద్యాల వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, పూన్న శేషయ్య, జాకీర్ హుస్సేన్, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు ,కో ఆప్షన్ సభ్యుడు సలాముల్లా, వైఎస్ఆర్సిపి నాయకులు రహమతుల్లా, పార్థుడు, దండే సుధాకర్, సోమశేఖర్, శివ, బాబురావు , సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహానంది దేవస్థానం కు 100 కేజీల కందిపప్పు విరాళం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 16 :-. నంద్యాల జిల్లా మహానంది దేవస్థానం కు 100 కేజీల కందిపప్పును విరాళంగా అందజేసినట్లు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన బళ్లారి నివాసి జువైనల్ వ్యాపారి శ్రీనివాస్ క్షేత్రంలో అమలవుతున్న నిత్య అన్నదాన ప్రసాద కార్యక్రమానికి విరాళంగా అందజేసినట్లు తెలిపారు. నంద్యాల నివాశి మార్కెట్ ప్రసాద్ దేవస్థానం కు నిత్యం కూరగాయల వితరణ ఇస్తున్నారని తెలిపారు . భక్తులు విరివిగా అన్న ప్రసాద్ కార్యక్రమానికి విరాళాలు అందజేసి అన్నప్రసాద కార్యక్రమం క్షేత్రంలో మరింత అభివృద్ధి చెందేలా తోడ్పడాలని ఈవో సూచించారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**